తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
29 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

## వడ్ల లారీని అడ్డగించి రూ.1.20 లక్షలు డిమాండ్



○ విలేకరులమంటూ డ్రైవర్‌ను బెదిరించిన నలుగురు అరెస్టు..

○ వ్యాగనర్ కారు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**

వడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీని అడ్డగించి, తాము విలేకరులమని చెప్పి డ్రైవర్‌ను బెదిరిస్తూ రూ.1.20 లక్షలు డిమాండ్ చేసిన కేసులో నలుగురిని ఎల్లారెడ్డి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి నేరానికి ఉపయోగించినట్లు భావిస్తున్న వ్యాగనర్ కారు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 26వ తేదీ రాత్రి మల్లయ్యపల్లి గ్రామ శివారులోని పోచారం కెనాల్ సమీపంలో వడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ యా05జఆ4689ను నిందితులు వ్యాగనర్ కారుతో అడ్డగించారు. అనంతరం లారీ డ్రైవర్‌ను వడ్లకు సంబంధించిన పత్రాలు చూపించాలని కోరారు. పత్రాలు చూపించకపోతే నలుగురికి ఒక్కొక్కరికి రూ.30 వేల చొప్పున మొత్తం రూ.1.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే చంపుతామని, పోలీసులకు పట్టించి కేసులు పెట్టిస్తామని డ్రైవర్‌ను బెదిరించినట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదుదారుడు చకినాల సురేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎల్లారెడ్డి సీఐ, ఎస్ఐల ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి వ్యాగనర్ కారు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన వారిలో బాన్సువాడకు చెందిన మహమ్మద్ అబ్దుల్ మోసిన్ (27), ఎడ్ల మహేష్ కుమార్, మిర్జాపూర్‌కు చెందిన బుద్దే ఆనంద్, బాన్సువాడకు చెందిన గాండ్ల సుధీర్ కుమార్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవుకేసును చాకచక్యంగా దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి అరెస్టు చేసిన ఎల్లారెడ్డి పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించారు. వృత్తి, హోదాను అడ్డుపెట్టుకుని చట్టాన్ని ఉల్లంఘించినా, నేరాలకు పాల్పడే వ్యక్తులు చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు. కేసుకు సంబంధించిన మిగిలిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు డీఎస్పీ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు.



## భార్య సర్పంచ్.. పెత్తనం భర్తది!

○తానే సర్పంచునని ఒంటెద్దు పోకడ

○సర్పంచ్ భర్త పై ప్రజావాణిలో ఫిర్యాదు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనం సాక్షి:**

తానే సర్పంచ్ అంటూ అధికారం చలాయిస్తున్న సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను బందారం సంతోష్ కోరారు. సోమవారం ఎడపల్లి మండలం పోచారం గ్రామానికి చెందిన సర్పంచ్ నీరెడి జ్యోతి భర్త నీరెడి రవి తానే సర్పంచ్ నంటు అధికారం చలాయిస్తున్నాడని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరెడి రవి భార్య ఇటీవల ఎన్నికలలో సర్పంచ్ గా గెలిచిందని ఆమె భర్త అన్ని అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటూ తానే సర్పంచ్ గా చలామని అవుతున్నాడని అన్నారు. ప్రశ్నిస్తే తానే సర్పంచునని ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని మాట్లాడు తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాలను దుర్వినియోగం చేస్తున్నటువంటి సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరాడు. సర్పంచ్ అధికారాలలో జోక్యం చేసుకుంటూ సర్పంచును నేనేనని నా భార్యది ఏమీ ఉండదని ప్రచారం చేస్తున్నాడు అన్నారు. పోచారం గ్రామంలో సర్పంచ్ ఎవరు అనేది ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.



## లక్కీడ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుకై లబ్దిదారుల ఎంపిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనంసాక్షి:**

నిజామాబాద్ నార్త్ మండలం పరిధిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమీపంలో గల రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు కోసం సోమవారం మున్సిపల్ సిటిజన్ సర్వీస్ సెంటర్ భవనంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ లక్కీ డ్రా నిర్వహించారు. నగర మేయర్ కూరగాయల ఉమారాణి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ల పర్యవేక్షణలో ఈ లాటరీ ప్రక్రియ జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ అర్హత కలిగిన వారి పేర్లను అందరి సమక్షంలో డ్రా తీస్తూ లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించారు. ఎలాంటి పొరపాట్లు, అనుమానాలకు తావు లేకుండా వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా రాజకీయ పార్టీల దరఖాస్తుదారుల సమక్షంలో,

**వార్తా లోపలి పేజీలో**

## ప్రజావాణిలో 117 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**



కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులు, వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకుని, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నందున, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



## కరీంనగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. బైకర్ కాలు నుజ్జునుజ్జు

**కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) :**





ఎస్సార్ఆర్ కాలేజీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ వైపు వస్తుండగా.. అదే మార్గంలో వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న వ్యక్తి బస్సు చక్రాల కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కాలు పూర్తిగా నుజ్జునుజ్జయింది. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ సమరం..

**- సీఈసీ జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..**

**- ఎన్నికల సంఘం స్వతంత్రతపై ప్రజలకు సమాధానం చెప్పాలి..**



గోదావరిఖని, జనంసాక్షి : ఏఐసీసీ పిలుపు మేరకు,రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా రామగుండం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం ఉదయం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి,ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ. ముస్తఫా, నాయకులు, కార్యకర్తలు కలిసి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందిన సంస్థ కాదని, భారత రాజ్యాంగం కల్పించిన స్వతంత్ర రాజ్యాంగ సంస్థ అని, దేశంలోని ప్రతి ఓటరుకు సమానంగా ఉండాల్సిన సంస్థ,కానీ ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై నేడు ప్రజల్లో అనేక ప్రశ్నలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్ పేరుతో ఓటర్ల జాబితా సవరణ జరుగుతున్న తీరుపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకూడదని,ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏ ఒక్క పౌరుడికీ రాకూడదన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని స్వామి పేర్కొన్నారు. అనంతరం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ.ముస్తఫా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పదవుల కంటే ప్రజాస్వామ్య విలువలే ముఖ్యమన్నారు.దేశంలో ప్రభుత్వాలను ఎన్నుకునే అధికారం ప్రజల ఓటుకే ఉందన్నారు.ఆ ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం పనితీరుపై ప్రజల్లో అను మానాలు కలగడం ఆందోళనకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సంఘం రాజ్యాంగ సంస్థ బీజేపీ అయినా, కాంగ్రెస్ అయినా, మరే పార్టీ అయినా ఎన్నికల సంఘం ముందు అందరూ సమానమేనన్నారు.కానీ ఎన్నికల సంఘం నిర్ణయాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉన్నాయనే భావన ప్రజల్లో ఏర్పడితే ఆ సంస్థ విశ్వసనీయత దెబ్బతింటుందన్నారు.అందుకే ఎన్నికల సంఘం తన నిర్ణయాలపై ప్రజలకు పూర్తి వివరణ ఇవ్వాలి. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ.ముస్తఫా,సీనియర్ నాయకులు మాదర బోయిన రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దీటి బాలరాజు, మారెల్లి రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి సన్నీ భాయ్, కార్పొరేటర్లు గట్ల రమేష్, తాళ్లపెల్లి యుగేందర్, ధూళికట్ట సతీష్, ఫజల్ బేగ్, మాటూరి సత్య ప్రసాద్, బాబుమియా, దాసరి విజయ్‌కుమార్, నాయకులు బొమ్మక రాజేష్,తిప్పారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కీడ్రా ద్వారా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుకై లబ్ధిదారుల ఎంపిక

వీడియోగ్రఫీ చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను విజయవంతంగా జరిపించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎస్టీ లకు 6 శాతం, ఎస్సీలకు 17 శాతం, మైనారిటీలకు 12 శాతం, దివ్యాంగులకు 5 శాతం చొప్పున రిజర్వేషన్లను అమలు చేస్తూ లబ్ధిదారులను డ్రా ద్వారా ఎంపిక చేస్తూ పేర్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ బి.చంద్రశేఖర్, హౌసింగ్ ఈ.ఈ జె.రాజ్యలక్ష్మి, నార్త్ తహసీల్దార్ హరికిశోర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, లాటరీ ద్వారా రెండు పడక గదుల ఇల్లు కేటాయించబడిన లబ్ధిదారులు తీవ్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు ప్రకటించారు.

## బాధితుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి..

**- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్-డే కార్యక్రమంలో భాగంగా బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి, చట్టపరమైన నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ధర్మం, సేవ, సమరసత లక్ష్యంగా అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ..

**- పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం..**

గోదావరిఖని, జనంసాక్షి : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం గోదావరిఖని,మార్కండేయ కాలనీలోని శ్రీ కృష్ణవేణి వికాస్ జూనియర్ కాలేజీలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంటే సదానందం అధ్యక్షతన దిగ్విజయంగా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపల్లి సంపత్‌రావు,తెలంగాణ రాష్ట్ర వాలంటీర్ కమాండెంట్ జనగామ తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ముఖ్య సూత్రాలైన నిబద్ధత, అంకితభావం, ప్రతిఫలాపేక్ష లేని సేవ, ఆర్థిక పారదర్శకత, కేవలం అయ్యప్ప సేవ అనే లక్ష్యంతో ప్రతి భక్తుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే అయ్యప్ప మండల-మకర జ్యోతి కాలం కు సంబంధించి చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల గురించి చర్చించారు. ఎబిఎపిని జిల్లాలో విస్తృతపరచి మరిన్ని నూతన బ్రాంచ్ కమిటీలు ఏర్పాటు చేయడం, అలాగే శబరిమల నారాయణతోడు లోని ఏబిఏపి అన్నదానం మందిరంకు పెద్దపల్లి జిల్లా నుండి చేయూత ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏబిఏపి పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ, కార్యదర్శి వేదాంతం శేషుకుమార్ గురుస్వామి, కోశాధికారి పల్లెర్ల జగన్ స్వామి, డిస్ట్రిక్ట్ కమాండెంట్ కనకమేడల ప్రణీత్, పిఆర్ఓ ఆర్ఎస్ మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు సాదుల తిరుపతి , గుంజపడుగు బ్రాంచ్ అధ్యక్షులు పిఎస్ చారి, కోశాధికారి పిన్న శ్రీనివాస్, ఆర్ఎఫ్‌సిఎల్ బ్రాంచ్ అధ్యక్షులు ఉప్పరి రమణయ్య, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

**సిరికొండలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు**





సిరికొండ, సెప్టెంబర్ 28 (జనం సాక్షి): భగత్‌సింగ్ త్యాగం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు, యువత సామాజిక మార్పు కోసం పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ సిరికొండ?ధర్పల్లి సంయుక్త మండల కార్యదర్శి ఆర్. రమేష్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 119వ జయంతిని పురస్కరించుకుని సిరికొండ మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ నాయకులు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాదని, యువతలో విప్లవ చైతన్యాన్ని రగిలించిన స్ఫూర్తిదాయక వ్యక్తి అన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఉద్యమబాట పట్టి, 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. ఆయన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర శాసనసభలో భగత్‌సింగ్ బాంబు విసిరిన ఘటన ప్రాణనష్టం కోసం కాదని, బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించేందుకేనని తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు యువత, విద్యార్థులు చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, మండల నాయకులు ఎస్. కిశోర్, ఎస్‌కే సాధుల్లా, ఆర్. సిద్ధు, కళాశాల ఉపాధ్యాయురాలు ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ-రామగుండంలో క్లోరిన్ డయాక్సైడ్ ప్లాంట్ ప్రారంభం..



గోదావరిఖని, జనంసాక్షి : ఎన్టీపీసీ-రామగుండం తన స్టేజ్-1 క్లోరినేషన్ వ్యవస్థలో క్లోరిన్ డయాక్సైడ్ ప్లాంట్‌ను 28 సెప్టెంబర్ 2026న ప్రారంభించింది. ఎన్టీపీసీ-రామగుండం..తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులతో పాటు,ఈడీ (ఆర్అండ్‌టీ) చందన్ కుమార్ సమంత,జీఎం(ఓఅండ్ఎం) మనీష్ అగర్వాల్ సమక్షంలో ఈ ప్లాంట్ ప్రారంభించారు. ప్లాంట్ ప్రారంభం కావడం అనేది ప్లాంట్ వద్ద భద్రత, పర్యావరణ నిబంధనల పాటింపు,నిర్వహణ విశ్వసనీయతను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. ఇది క్లోరినేషన్,నీటి శుద్ధి వ్యవస్థల పనితీరు సామర్థ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర సీనియర్ అధికారులలో జీఎం (మెయింటెనెన్స్ అండ్ ఏడీఎం) జి.ఎన్.కుల్గాడే జీఎం (ఆపరేషన్ అండ్ ఎఫ్ఎం) ఎ.కె.బెహ్రా జీఎం బిజోయ్ జోస్ తదితరులు ఉన్నారు.

## రైతుల సంక్షేమమే సింగిల్ విండో ధ్యేయం

**- సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్**



కోనరావుపేట(జనంసాక్షి): రైతుల సంక్షేమమే సింగిల్ విండో లక్ష్యం సహకార సంఘం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని సింగిల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో తనకు చైర్మన్ పదవి వచ్చిందని పదవికి ఎలాంటి మచ్చలేకుండా రైతులకు నాణ్యమైన సేవలు అందించి ముందుకు సాగుతామన్నారు. సహకార సంఘ పరిధిలో రైతులకు నాణ్యమైన విత్తనాలు. ఎరువులు. సకాలంలో పంట రుణాలను. దీర్ఘకాలిక రుణాలను అందజేసేందుకు కృషి చేస్తానన్నారు.. సహకార సంఘ అభివృద్ధికి డైరెక్టర్లతోపాటు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య సర్పంచులు కాశీరాం లక్ష్మారెడ్డి కేడీసీసీ మేనేజర్ దేవరాజు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మానకసత్యం సంఘం డైరెక్టర్లు. మార్కెట్ డైరెక్టర్లు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు,

# సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్‌కు వాకర్స్ అసోసియేషన్ ఘన నివాళి

## రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం.



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
సుల్తానాబాద్‌కు చెందిన టీవీ9 రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆయనకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సోమవారం ఉదయం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో నిత్యం వాకింగ్ చేసే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని రమేష్ మృతికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శి, మాట్లాడుతూ, టీకే రమేష్ మృతి జర్నలిస్టు వర్గాలతో పాటు సుల్తానాబాద్ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, తన వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన రమేష్ అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవారని గుర్తు చేసుకున్నారు.ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో రమేష్ చేసిన కృషి అభినందనీయమన్నారు. సమాజంలో చోటుచేసుకునే వివిధ పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుగా ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండే ఆయన ఆకస్మిక మృతి ఎంతో బాధాకరమన్నారు. రమేష్ మృతి,జర్నలిస్టు మిత్రులు,సన్నిహితులతో పాటు ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ తీవ్ర విషాదానికి గురిచేసిందన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్,ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్,గౌరవాధ్యక్షులు అమిరిశెట్టి రాజలింగం,తో పాటు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రావిటి ఫిల్టర్ బెడ్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పనులు పూర్తి చేయండి..

**- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి..**

**- గ్రావిటి ఫిల్టర్ బెడ్ సందర్శించిన సీఐటీయూ బృందం..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘ పోరాట ఫలితంగా నిర్మాణమైన గ్రావిటీ ఫిల్టర్ బెడ్ ప్రారంభానికి నోచ్కోకపోవడం దురదృష్టకరమని, కేవలం రెండు కోట్లతో ముందే నిర్మించాల్సిన వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేయకపోవడం సివిల్ అధికారుల నిర్లక్ష్యమని సింగరేణి కాలారీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)గా మేము భావిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. కార్మిక కుటుంబాలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుతే ఆరోగ్యంతో సంస్థ అభివృద్ధికి తోడ్పడతారని హాస్పటల్ ఖర్చులు కోట్ల రూపాయలు సంస్థకు మిగిలిపోతాయని గుర్తు చేశారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ త్వరలో గ్రావిటీ ఫిల్టర్ బెడ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అర్జీ-వన్ కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాథమిక సంఘాలు 23 డిమాండ్లు సమ్మె లేకుండా సాధించామని చెబుతున్నారని,కార్మికుల ఆందోళన సిఐటియు పోరాటంతో నిర్మాణమవుతున్న గ్రావిటి ఫిల్టర్ బెడ్ సింగరేణి సివిల్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు.కార్మికుల కుటుం బాల ఆరోగ్యాల పట్ల ఈ సంఘాల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-వన్ అధ్యక్ష,కార్యదర్శులు వంగల శివరామిరెడ్డి, మెండె శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఎస్కే గౌస్, అనుబోయిన శంకరన్న, ఉరుసు సందీప్, నంది నారాయణ, జంగపల్లి మల్లేష్, పెద్దపల్లి శశికిరణ్, ఈద వెంకటేశ్వర్లు,ఐ. శ్రీనివాస్, జి.జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, ముల్కల శ్రీకాంత్, 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఖని' మెజీషియన్లకు అరుదైన గౌరవం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏపి మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 42వ ఇంద్రజాలికుల సదస్సు 'మాయాబజార్-2'లో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ రాజాను అతిథులు, కార్యక్రమ నిర్వాహకులు గజమాలతో సత్కరించగా.. మేజిక్ హరికి సిల్వర్ మెడల్ అందజేసి అభినందించారు.దాదాపు 12 గంటల పాటు సాగిన కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన మేజిక్ రాజా,తన కంచుకంఠంతో, చెణుకులు-ఛలోక్తులతో కార్యక్రమాన్ని ఆద్యంతం రక్తి కట్టించి ఆహూతులను మంత్రముగ్ధులను చేయగా.. కార్యక్రమానికి హాజరైన అతిథులు, నిర్వాహకులు రాజాను గజమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అలాగే సూపర్ సీనియర్ మెజీషియన్స్ కాంపిటీషన్ లో పాల్గొన్న హరి తన అద్భుతమైన ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను మెప్పించగా, ఆయనను సిల్వర్ మెడల్ తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి ఆర్డీఓ ఎన్.శ్రీనివాస్, ఏపిఎంఏ అధ్యక్షులు జేవీఆర్, సెక్రటరీ,సదస్సు కన్వీనర్ కేవివివి కుమార్, డా.ఆర్యల్, మేజిక్ స్టార్ బోస్, యూపీ రాయుడు, జేమ్స్, బాబునాయుడు,గౌస్ తదితరులు పాల్గొన్నారు.కాగా రాజా, హరి అరుదైన సత్కారాన్ని అందుకోవడంపట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్ కాస, సభ్యులు, స్థానిక కళాకారులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.



# 60 రోజుల హ్యాండ్స్-ఆన్ సీపీఆర్ శిక్షణ ప్రారంభం..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే 1,3 ఇంక్లయిన్‌లో 60 రోజుల హ్యాండ్స్-ఆన్ సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది.తేది 28.09.2026 నుండి 26.11.2026 వరకు జరిగే ఈ శిక్షణలో అత్యవసర సమయంలో గుండె ఆగిపోయిన వ్యక్తికి వెంటనే సీపీఆర్ అందించడం, ప్రాణాలను కాపాడే ప్రాథమిక పద్ధతులపై ఉద్యోగులకు ప్రాక్టికల్‌గా శిక్షణ ఇస్తారు.ఈ సందర్భంగా ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సీపీఆర్‌లో శిక్షణ పొందడం చాలా అవసరం. గని లోపల, బయట ఎక్కడైనా అత్యవసర పరిస్థితి వస్తే మొదటి 4 నిమిషాల్లో సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడవచ్చని అధికారులు తెలిపారు.సీపీఆర్ నేర్చుకుందాం-ఆచరణలో పెట్టుదాం- ఒక ప్రాణాన్ని కాపాడుదాం అనే లక్ష్యంతో ఈ 60 రోజుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి షిఫ్ట్‌లోని ప్రతి ఉద్యోగికి హ్యాండ్స్-ఆన్ ప్రాక్టీస్ ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయిప్రసాద్, గ్రూప్ ఏజెంట్ ఎల్.రమేష్, మేనేజర్ సుధీర్ జక్కులవార్, సేఫ్టీ ఆఫీసర్ మహేష్,ఏఐటీయూసీ ప్రతినిధి మానాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బందికి ఘన సన్మానం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
బీజేపీ రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ ఆదేశాల మేరకు సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు, సిబ్బందిని మహిళా మోర్చా నాయకులు ఘనంగా సన్మానించారు.చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సంరక్షణతో పాటు మహిళలు, బాలల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను నాయకులు అభినందించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల,సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది సేవలను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఉపాధక్షురాలు మాజీ ఎంపీపీ కూనరాపు రేణుక దేవి,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లత,అంగన్వాడీ టీచర్లు, మంద సులోచన,కళ్లేపల్లి సుగుణ, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లోనే ఆరోగ్యం.. క్రీడలతోనే వికాసం

**- జిల్లా విద్యాధికారి శారద,సిఐ రంజిత్ రావు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని జిల్లా విద్యాధికారి శారద, సీఐ రంజిత్‌రావు,ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేయాలని సూచించారు.ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాలోని సుల్తానాబాద్,రామగుండం, మంథని, పెద్దపల్లి జోన్లకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.కబడ్డీ, ఖోఖో,వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత,సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,జిల్లా పీఈటీ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రమేష్,సురేందర్,నోడల్ అధికారి శోభారాణి,సుల్తానాబాద్ మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లు

**- ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్**

**- ఇంటింటికి సర్వే**

సుల్తానాబాద్,సెప్టెంబర్ 28(జనంసాక్షి) : ఆరవ వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయిస్తానని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకంసాయికిరణ్ స్పష్టం చేశారు.సోమవారం ఆరో వార్డు వార్డు ఆఫీసర్ క్రాంతి తో కలిసి పెన్షన్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయికిరణ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ఒంటరి మహిళలకు వితంతువులకు అందరికీ పెన్షన్లు మంజూరు చేస్తున్నారని స్పష్టం చేశారు. అర్హులందరికీ పెన్షన్లు వస్తాయని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సాయికిరణ్ తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తనను సంప్రదించాలని ఆరవ వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాతరి దేవేందర్ కుమార్,ఆరెపల్లి కిరణ్,ఆరెపల్లి హేమన్ రాజ్,మామిడిపల్లి శ్రీకాంత్,కొండ్ర ప్రణయ్,వార్డు ఆఫీసర్ క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆకలితో అలమటించద్దు

◆ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేస్తున్నాం
◆ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలి
◆ సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
◆ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో హరే రామ హరే కృష్ణా ట్రస్టు భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం పొందుతున్న పేద విద్యార్థులు ఆకలితో అలమటించద్దు అనే సంకల్పంతో ఏర్పాటు చేసిన తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్నిరాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆకలితో అలమటించద్దు అనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరే రామ హరే కృష్ణా ట్రస్టు భాగస్వామ్యంతో ఉదయం పూట అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని బారాస ప్రభుత్వం హయంలో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచకుండా మోసం చేశారని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిందని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 70 కోట్లు వెచ్చించి ప్రభుత్వ బడులను ఆధునీకరిస్తున్నామని ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు గొప్ప చదువులు చదువుకొని నైపుణ్యం కలిగిన వారని అందరూ తల్లిదండ్రులు ప్రభుత్వ బడుల్లో తమ పిల్లను చేర్పించాలని పిలుపునిచ్చారు. రూ. 200 కోట్లతో పెద్దపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నామని అన్ని కుల మతానికి చెందిన వారందరూ ఒకే విధంగా సామాన్యంగా ఉండే దిశగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల రూపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రాజయ్య, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,కమిషనర్ ఆకుల వెంకటేష్,పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు,మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం

### - సర్పంచ్ ఎం.శ్రీనివాస్ గౌడ్

**పెద్దపల్లి రూరల్,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో సోమవారం ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరే రామ హరే కృష్ణ ట్రస్టు భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలో భాగంగా అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకవర్గం,విద్యార్థులు, పాల్గొన్నారు.

## వైద్య ,ఆరోగ్య శాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### - జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర



**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను లాబ్ టెక్నీషియన్ (08), స్టాఫ్ నర్స్(15)ఎంఎల్‌హెచ్‌పి- (08,) ఎస్టీఎల్ఎస్ ( 02), ఏఎన్ఎం (03) ఫార్మసిస్ట్ (01, పాథాలజిస్ట్(01) ఓబిజి స్పెషలిస్ట్( 02) చొప్పున మొత్తం పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు, అప్లికేషన్ కొరకు జిల్లా అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూ , డబ్ల్యూ డబ్ల్యూ పెద్దపల్లి.తెలంగాణ.గౌ ఇన్ లో చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మోడీ, అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

### - సర్ తో 13 కోట్ల ఓట్లు తొలగింపు
### - ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
### - రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సి ఎచ్ విజయరమణ రావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** ఏఐసీసీ,టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ వారి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పలుమార్లు అడ్డదారుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి సర్ ప్రోగ్రాం పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తుందని అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయమై ఎన్నికల కమిషన్ తీరును ఎన్నోసార్లు గతంలో నుండి ప్రస్తావించినప్పటికీ కమిషన్ పనితీరులో మార్పు రాలేదని అన్నారు. స్వయంగా ఎన్నికల చీఫ్ కమిషనర్ వ్యవహార శైలి గురించి తోటి కమిషనర్లు వెల్లడించడంతో రాహుల్ గాంధీ విమర్శలు నిజమైనవని దేశం గుర్తించిందన్నారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ చర్యల వల్ల దేశంలో 13 కోట్ల ఓట్లు గల్లంతు అయ్యే పరిస్థితి నెలకొందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు విమర్శించారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ ఇప్పటికైన విధుల నుండి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయి ఉండి బిజెపి అగ్రనేతల అడుగులకు మడుగులు ఒత్తడం దేశ చరిత్రలో ఇది తొలిసారి అని,దేశ ప్రజలంతా ఆయన చేష్టలను అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు,సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు మరియు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాక నూతన కమిటీ ఎన్నిక



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** మండలంలోని కొదురుపాక గ్రామంలో సోమవారం అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో కొదురుపాక నూతన కమిటీని ఎన్నుకున్నారు. అఖిల భారత యాదవ కార్యక్రమాలో దేవునిపల్లి సర్పంచ్ అట్ల కుమారస్వామి ముఖ్యఅతిథిగా అఖిలభారత యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఫకీర్ యాదవ్,ఉపా ధ్యక్షులు ఓజే సతీష్ చిట్టవేన సదన్న,అఖిల భారతీయ యాదవ సంఘం సుల్తానాబాద్ మండలం సోషల్ మీడియా అధ్యక్షులు పోలవేణి నరేష్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ కోదురుపాక అధ్యక్షులు గా కొండ రాజబాపూ యాదవ్,ఉపాధ్యక్షులు బత్తిని రామ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి పోలవేణి కొమురయ్య,సెక్రటరీ కొండా అజయ్,కోశాధికారి సంకరి రాజబాపూ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్

### - జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్
### - నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి శాఖ, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్ సహకారంతో అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజినల్ సెంటర్‌లో ఈ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతీ, యువకులు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు హాజరుకావాలని సూచించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో పలు ప్రముఖ కంపెనీల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్.ఎన్. గ్రూప్‌లో అసెంబ్లీ ఆపరేటర్ పోస్టులకు నెలకు రూ. 18,000 నుంచి రూ. 21,000 వరకు, రేడియంట్ సంస్థలో ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రూ. 13,000 నుంచి రూ. 15,000 వరకు స్టైపెండ్, ఉద్యోగాలకు రూ. 13,000 నుంచి రూ. 20,000 వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు సంవత్సరానికి రూ. 3.1 లక్షల నుంచి రూ. 3.5 లక్షల వరకు, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో బ్యాంకింగ్ అసోసియేట్ పోస్టులకు రూ. 25,000 నుంచి రూ. 45,000 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా డి-మార్ట్‌లో క్యాషియర్, ప్రమోటర్స్ పోస్టులకు నెలకు రూ. 18,000, నీమ్యాన్స్‌లో సేల్స్ ప్రమోటర్ పోస్టులకు నెలకు రూ. 15,000 నుంచి రూ. 25,000 వరకు, టెక్ మహీంద్రాలో డేటా అనలిస్ట్ పోస్టులకు సంవత్సరానికి రూ. 3.8 లక్షల నుంచి రూ. 4.1 లక్షల వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ అవకాశాలకు సంస్థలను బట్టి 10వ తరగతి,



ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కొన్ని పోస్టులకు వయస్సు, విద్యా విరామం తదితర ప్రత్యేక అర్హతలు వర్తిస్తాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన పురుషులు, మహిళలు ఈ జాబ్ డ్రైవ్‌లో పాల్గొనవచ్చని, నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మిథెన్ విష వాయువు పై అవగాహన సదస్సు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** తడి పొడి విధానంలో నీటిని పొదుపుగా వాడడంతో పాటు మీథేన్ విష వాయువును తగ్గించడానికి, పలు మండలాలలో రైతులకు అవగాహన సదస్సు కల్పించిన అనంతరం, ఐతురాజుపల్లి, సుద్దాల రేగడి మద్దికుంట గ్రామాలలో అదే పద్ధతిని అవలంబించుటకు రైతులకు 500 రూపాయల ప్రోత్సాహకాలను సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ పంపిణీ చేశారు. ఐతురాజుపల్లి గ్రామంలో 182 మంది రైతులకు గాను డీడీల రూపంలో 500 చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 2 ఫిర్యాదులు

### అధికారుల తీరు మారడం లేదు

**మల్యాల సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**

మల్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 2 ఫిర్యాదులు వచ్చాయని కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు 13 మంది మాత్రమే పాల్గొన్నారని నోడల్ అధికారి ఎంపిడిఓ స్వాతి తెలిపారు.

**అధికారుల తీరు మారడం లేదు**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల సమస్యలు మండల పరిధిలో పరిష్కారాయమయ్యే దిశగా ఏర్పాటు చేసిన మండల ప్రజావాణి కార్యక్రమాన్ని కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వల్ల నీరుగారిపోతుంది ప్రజావాణిలో



పాల్గొనే సంబంధిత శాఖల అధికారులు మధ్యలోనే వెళ్లిపోవడం హాజరుకాకపోవడం విమర్శలకు దారితీస్తోంది. కార్యక్రమంలో 13 మంది అధికారులు పాల్గొన్నారు అని అధికారులు చెబుతున్న కార్యక్రమం ముగించేసరికి 8 మంది మాత్రమే అధికారులు ఉన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో స్వాతి,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రాతినిధ్య సంఘాలు విఫలం

### కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఐలి శ్రీనివాస్ ఆరోపణ

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 28:** వకీల్‌పల్లి గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రాతినిధ్య సంఘాలు విఫలమయ్యాయని టీబీజీకేఎస్ ఆర్జీ-2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం వకీల్‌పల్లి గనిని సందర్శించిన



ఆయన కార్మికులతో మాట్లాడి గనిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఐలి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా ప్రాతినిధ్య సంఘాలుగా కొనసాగుతున్న ఏఐటీయూసీ , ఐ ఎన్ టి యు సి లు ఎన్నికల సమయంలో కార్మికులకు అనేక హామీలు ఇచ్చాయని తెలిపారు. ఏఐటీయూసీ మేనిఫెస్టోలో 48 హామీలు, ఐ ఎన్ టి యు సి మేనిఫెస్టోలో 39 హామీలు ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు వాటిలో ఎన్ని హామీలను అమలు చేశారో కార్మికులకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గనుల్లో కార్మికులకు అవసరమైన షూస్, రేడియం జాకెట్లు, మెటీరియల్, మిషనరీ, ఎక్విప్‌మెంట్, బెల్టు తదితర సామగ్రి సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో పనిభారం పెరుగుతోందని పేర్కొన్నారు.కార్మికులకు కనీస అవసరమైన సామగ్రి కూడా అందని పరిస్థితిపై ప్రశ్నించాల్సిన ప్రాతినిధ్య సంఘాల నాయకులు గనుల వద్ద ఎందుకు కనిపించడం లేదని ఐలి శ్రీనివాస్ ప్రశ్నించారు. కార్మికుల భద్రత, సౌకర్యాలు, హక్కుల విషయంలో నిర్లక్ష్యం తగదని అన్నారు.

**లాభాల వాటా వెంటనే ప్రకటించాలి**

2025?26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను ఇప్పటివరకు ప్రకటించకపోవడం సరికాదని ఐలి శ్రీనివాస్ అన్నారు. సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను స్పష్టంగా ప్రకటించి, కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రెండేళ్ల కాలం పూర్తయ్యే వరకు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా, ఇప్పుడు మళ్లీ కొత్త అగ్రిమెంట్లు, కొత్త హామీల పేరుతో కార్మికులను నమ్మించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముందుగా గతంలో ఇచ్చిన హామీల అమలు పరిస్థితిపై కార్మికులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొత్త హామీలు అమలు చేయకపోగా, కార్మికులకు ఇప్పటికే ఉన్న హక్కులు, సౌకర్యాలు కూడా దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.నాయకులు, కార్మికుల పాల్గొనడంఫిట్ కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ నాయకులు బేతి రవితేజ, దినేష్ సాగర్, సతీష్, నరేష్, సుమంత్, సందీప్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం నగరం కేసిఆర్ కాలనీ కు చెందిన యం.డి.అహ్మోద్దిన్ తాను వికలాంగుడినని, బి.కాం పూర్తి చేశానని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లె గ్రామానికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 290,291 లోని 8 గుంటల భూమి సాదా బైనామ ద్వారా కొనుగోలు చేశామని తమకు పట్టా చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ



అధికారి పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

పాలకుర్తి మండలానికి చెందిన మాదాసు అమృత తమకు సంబంధించిన షెడ్డును ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి ఉపయోగించుకుని సెప్టెంబర్ నెలలో కొత్త కార్యాలయం ఓపెన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం వినియోగించుకోవడం కోసం తమకు ఎటువంటి కిరాయి 72590/- , కరెంట్ బిల్లు 2,69,547/- చెల్లించలేదని వీటిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పాలకుర్తి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు .ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్,సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం

### - ఫ్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్

**వేములవాడ(జనంసాక్షి):**

రైతుల సంక్షేమ సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని ఫ్యాక్స్ చైర్మన్ వకలాభరణం శ్రీనివాస్ అన్నారు. జిల్లాలోనే అత్యున్నత సేవలందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని (ప్యాక్స్) మరిన్ని రంగాల్లో విస్తరించి, మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ లాభాల బాట పట్టిస్తామని చైర్మన్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.



సోమవారం వేములవాడ ప్యాక్స్ సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణను సభ్యుల ముందు ఉంచారు. ఈ సందర్భంగా చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాలకవర్గంపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో ఈ గురుతర బాధ్యతను అప్పగించిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులుగా, ప్యాక్స్ పాలకవర్గంగా కేవలం కార్యాలయానికే పరిమితం కాకుండా నేరుగా కల్లాల వద్దకు వెళ్లి రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటామని చెప్పారు. రైతాంగం ఎదుర్కొనే సమస్యలు, ఇబ్బందులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వేగవంతమైన పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సొసైటీ పరిధిలోని రైతులు తమకు ఏమైనా ఇబ్బందులు లేదా సందేహాలు ఉంటే ఏ క్షణమైనా నేరుగా తమను గానీ, డైరెక్టర్లను గానీ కలిసి స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చని సూచించారు.?ముందుచూపుతో కార్యాచరణ రూపకల్పన చేస్తూ, రాబోయే రోజుల్లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ, ఇతర ఎరువులు సరిపడా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. వరి ధాన్యం కొనుగోళ్ల సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, పారదర్శకంగా తూకాలు జరిగేలా ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సొసైటీ సిబ్బంది నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించేలా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమ సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని రైతులకు సకాలంలో ఎరువులు అందేలా కృషి చేయాలని అన్నారు. అలాగే రైతులకు సొసైటీ ద్వారా రుణాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇవ్వాలని అన్నారు. ?ఈ సర్వసభ్య సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ సిబ్బందితో పాటు వేములవాడ పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

### - రాఘవపూర్ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలి
### - సర్పంచ్ గా గెలిచిన ఆరు మాసాలకే నిధులు దారి మళ్లింపు
### - ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

**పెద్దపల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ పలువురు గ్రామస్థులు విచారణకు డిమాండ్ చేశారు. పంచాయతీ నిధులను నిబంధనలకు విరుద్ధంగా మళ్లించి అక్రమా లకు పాల్పడ్డారని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుకు ఆధారాలతో ఫిర్యాదు చేసినట్లు గ్రా మస్థులు తెలిపారు. గ్రామపంచాయతీకి వివిధ రూపాల్లో వచ్చిన నిధులను నిబంధనల ప్రకారం వినియోగించ కుండా దారిమళ్లించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతీ నిధుల వినియోగంపై సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలితే సంబంధిత సర్పంచ్ తాడిశెట్టి చామంతి, ఉప సర్పంచ్ కొడపత్రి వినోద్, పంచాయితీ కార్యదర్శితో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**- నిధులు రికవరీ చేయాలి :** పంచాయతీ నిధుల దుర్వినియోగంతో గ్రామ అభివృద్ధికి విఘాతం కలిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిని విధుల నుంచి తొలగించడంతోపాటు దుర్వినియోగమైన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేయాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. ఫిర్యాదుపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే పంచాయతీరాజ్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని కుమ్మరి తిరుమల్, మోలుమూరి వంశీ, కుమ్మరి సదయ్య, కుమ్మరి నిరంజన్, కుమ్మరి సది, శ్రవణ్ తెలిపారు.



# జిల్లా మెజీషియన్ల అరుదైన రికార్డ్

**తండ్రికి ప్రథమ బహుమతి**
**కుమారుడికి ద్వితీయ బహుమతి**

జగిత్యాల సెప్టెంబర్ 28 ( జనంసాక్షి) జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ మెజీషియన్ కెవిన్ చారి, ఆయన కుమారుడు అద్వైత్ మేజిక్ పోటీలలో అరుదైన రికార్డు సాధించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏపీ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారంజరిగిన 42వ ఇంద్రజాలికుల సదస్సు 'మాయాబజార్-2' లో నిర్వహించిన మేజిక్ పోటీలలో సీనియర్స్ విభాగంలో కేవిన్ చారి ప్రథమ బహుమతి సాధించగా, ఆయన కుమారుడు ఆరేళ్ల చిచ్చరపిడుగు అద్వైత్.. పాల్గొన్న తొలి పోటీలోనే ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నాడు. పావురాలు, గొడుగులు, ఫ్లవర్స్, మ్యాజిక్ కేన్స్ సృష్టించడం-మాయం చేయడం లాంటి అంశాలతో పది నిమిషాల పాటు సాగిన చారి మేజిక్, న్యాయనిర్ణేతలు, సీనియర్ మెజీషియన్ల అభినందనలు, కరతాలధ్వనుల మధ్య సాగగా, 15 మందిలో పోటీపడి ప్రథమ బహుమతి సాధించాడు. ఇక ఆరేళ్ల చిచ్చరపిడుగు అద్వైత్, తండ్రికి తగ్గ తనయుడిగా అలవోకగా మేజిక్ ప్రదర్శిస్తున్నంత సేపు



హాలు ఈలలు, కేరింతలు, చప్పట్లతో మార్మోగింది. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ లో తలెత్తిన చిన్న సాంకేతిక సమస్యతో తృటిలో ప్రథమ బహుమతి మిస్ అయినా, న్యాయనిర్ణేతల అభినందనలు అందుకొని ద్వితీయ స్థానంలో నిలిచాడు. పోటీదారులలో అద్వైత్ అత్యంత చిన్నవాడు కావడం విశేషం. ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, ఇతర అతిథులు, నిర్వాహకులు చారికి ప్రథమ బహుమతితో పాటు రూ.5వేల నగదు, అద్వైత్ కు ద్వితీయ బహుమతితో పాటు రూ.3 వేల నగదును అందజేసి అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాయాబజార్-2 నిర్వాహకులు, జె.వి.ఆర్, కేవివివి కుమార్ తో పాటు సీనియర్ మెజీషియన్లు ఆర్యల్, రఘుబాబు, మేజిక్ రాజా, ధీకొండ సత్యం, వెంకటరమణ, కళ్యాణ్, యూపీ రాయుడు తదితరులు పాల్గొన్నారు. విజేతలు చారి, అద్వైత్ ను ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్ కాస, జిత్తు, సభ్యులు అభినందించారు. కాగా తనకు మేజిక్ లో మెళకువలు నేర్పి, శిక్షణనిచ్చిన కీ.శే. రత్నాకర్ గౌడ్, మార్తా రవికి చారి కృతజ్ఞతలు తెలిపాడు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సర్కారు

**బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

బోధన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సర్కారు అని అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం బోధన పట్టణంలో రవి గార్డెన్, శక్కర్ నగర్ లలో ప్రభుత్వం అందించిన స్మార్ట్ రేషన్ కార్డులను బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను పగడ్బందీగా అమలు చేయడంతో పాటు ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల కోసం నిరంతరం పాటుపడే ప్రభుత్వం కాంగ్రెస్ ఒక్కటేనని ఆయన అన్నారు. పనులు చేసే ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని లేనిపోని వాగ్దానం చేసే నాయకులను తరిమికొట్టాలని బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయ కుమారి, తహసీల్దార్ విట్టల్, టిపిసిసి డెలిగేటు గంగా శంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, బోధన్ పట్టణ అధ్యక్షులు అంకు దాము, పాషా, తలారి నవీన్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

జగిత్యాల బ్యూరో సెప్టెంబర్-28 (జనంసాక్షి) రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలను క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఫుడ్ పాయిజనింగ్, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటు చేసుకోవడం పై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. సాధ్యమైన చోట్ల వంటశాలల ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా, ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించి, వాటి వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులు, సమస్యల పరిష్కార చర్యలను కూడా పోర్టల్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ఏదైనా ప్రతికూల నివేదిక వచ్చినప్పుడు సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సీఎస్ సూచించారు. తప్పుడు సమాచారం ప్రచారంలో ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా ఏదైనా సమస్య ఉన్నట్లు నిర్ధారణ అయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను ప్రస్తుతం డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని



సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు చేపట్టాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా నవీకరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల పర్యవేక్షణ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ ఎత్తున బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు జన్మదిన వేడుకలు

**డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం**
**అత్యంత వైభవంగా కేక్ కటింగ్, శాలువాలతో ఘన సత్కారం**

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు జన్మదిన వేడుకలు నగరంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. వై.సునీల్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని భగత్ నగర్ లోని తన క్యాంప్ కార్యాలయం వద్ద తెల్లవారుజాము నుంచే ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. పార్టీ శ్రేణులు, అభిమానులు, కాలనీ వాసులు భారీ సంఖ్యలో తరలిరావడంతో క్యాంప్ కార్యాలయ ఆవరణం జనసందోహంతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, నగర పరిధిలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, బిజెపి ముఖ్య నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ యూత్ సభ్యులు యాదగిరి సునీల్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సమక్షంలో ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి, పరస్పరం మిఠాయి తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరము సునీల్ రావుకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ప్రత్యేక జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అభివృద్ధి సాధనలోనూ, పార్టీ బలోపేతంలోనూ ఆయన చూపుతున్న చొరవను పలువురు నాయకులు కొనియాడారు. సంబరాల సందర్భంగా క్యాంప్ కార్యాలయ ప్రాంగణం అభిమానుల ఈలలు, చప్పట్లు, నినాదాలతో మారుమోగింది. "లాంగ్ లివ్ సునీల్ అన్న", "జన హృదయ నేత సునీల్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి", "సునీల్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ బిజెపి యువమోర్చా నాయకులు, యూత్ సభ్యులు, అభిమానులు పెద్దపెట్టున చేసిన నినాదాలు వేడుకల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయి. తనపై ఎనలేని ప్రేమను కురిపించి, జన్మదిన వేడుకలను పండుగలా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... "పార్టీ కార్యకర్తల ప్రోత్సాహం, ప్రజల ఆశీస్సులే తనకు కొండంత బలమని, ప్రజాసేవే పరమావధిగా రాబోయే రోజుల్లో నగర సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని" పునరుద్ఘాటించారు. ఈ జన్మదిన సంబరాల్లో బిజెపి నగర నాయకులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, బిజెపి వివిధ మోర్చాల అధ్యక్షులు, కాలనీ పెద్దలు, వివిధ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్ కు స్వర్ణనంది అవార్డు ప్రధానం

**○ శ్రీనివాస్ సామాజిక సేవలను గుర్తించిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్..**

**○స్వర్ణనంది అవార్డు రావడం పట్ల పలువురు హర్షం శుభాకాంక్షలు**





**చిగురుమామిడి సెప్టెంబర్ 27(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పత్తేం శ్రీనివాస్‌ను స్వర్ణానంది అవార్డు వరించింది.మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఈవెంట్‌లో ఫౌండేషన్ నిర్వాహకులు పి.శిరీష రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ సామాజిక కార్యకర్త పురస్కారాన్ని అందుకున్నారు.గత 26సంవత్సరాలుగా శ్రీనివాస్ సమాజానికి చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ ఘన సన్మానం చేశారు.శ్రీనివాస్ 2001లో ఎన్ఎస్ఎస్ ద్వారా శ్రమదానం,పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు హెచ్ఐవి,ఎయిడ్స్ వంటి వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.2003లో చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యుడిగా,అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి సుందరగిరి గ్రామంలోనే కాకుండా మండల,జిల్లా స్థాయిల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ధూమ్ ధామ్ కళాబృందాలతో కలిసి గ్రామంలో ప్రజలు వర్ణిస్తూ కల్పించారు.అలాగే లీడ్ ఇండియా ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది యువతకు మార్గనిర్దేశం చేస్తూ,మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల సాధన కోసం నేటికీ కృషి చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ జ్యోతి కార్యక్రమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.ప్రతిమ ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఎంతో మంది నిరుపేద రోగులకు ప్రతిమ హాస్పిటల్‌లో ఉచిత వైద్యం అందేలా శ్రీనివాస్ సహకారం అందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతను గుర్తించి,వారికి ప్రతిమ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల ద్వారా హౌస్ వైరింగ్,బైక్ మెకానిక్, ఏసీ మెకానిక్,జేసీబీ ఆపరేటర్ వంటి సాంకేతిక రంగాలలో శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పించారు.దీనితో పాటు ఆకర్ ఆశ హాస్పిటల్ శస్త్రచికిత్స విభాగంతో కలిసి గ్రహణమొర్రి,బర్నింగ్ వంటి సమస్యలతో బాధపడుతున్న ఎంతో మంది రోగులకు ఉచిత సర్జరీలు చేయించి చేయూతనిచ్చారు. శ్రీనివాస్ ప్రస్తుతం చిగురుమామిడి జనంసాక్షి రిపోర్టర్ గా పనిచేస్తున్నారు.

రెండు దశాబ్దాలుగా నిరంతరాయంగా సామాజిక సేవలో కొనసాగుతున్న పత్తేం శ్రీనివాస్‌కు హెల్పింగ్ ఫౌండేషన్ పి శిరీష రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఈవెంట్స్ లో ప్రధాని రామకృష్ణ గౌడ్ ఛాంబర్ ఆఫ్ చైర్మన్,రిటైర్డ్ ఐపీఎస్ రత్న,ఫిలిం యాక్టర్ గౌతమ్ రాజు ఫిలిం డైరెక్టర్ చెన్నివెల్లి మణికుమార్,విశ్వక్ సినిమా మూవీ డైరెక్టర్ వేణుల చేతుల మీదుగా స్వర్ణానంది పురస్కారం దక్కడం పట్ల మండల ప్రజలు,యువత హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.



## సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 28 (జనం సాక్షి);** సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వీవీఐపీ భద్రత, బందోబస్తు విధులు, సభా ప్రాంగణం భద్రత, హెలిప్యాడ్ భద్రత, సీఎం ప్రయాణించే రూట్ బందోబస్తు , వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ క్లియరెన్స్, ప్రజల రాకపోకల నియంత్రణ,అత్యవసర పరిస్థితుల నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు.సీఎం పర్యటనకు సంబంధించి ప్రతి ప్రాంతంలో భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.వివిధ జిల్లాల నుండి బందోబస్తుకి వచ్చే అధికారులు,సిబ్బందిని సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలన్నారు. సీఎం ప్రయాణించే రూట్‌లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, రూట్ క్లియరెన్స్‌ను పకడ్బందీగా చేపట్టాలని,సభా ప్రాంగణంలో ప్రవేశించే వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచి, అవసరమైన చోట మెటల్ డిటెక్టర్లు మరియు ఇతర భద్రతా తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.సీఎం పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలతో పాటు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా రవాణా చార్జీలను తొలగించాలి

### సాలూర మాహాజన సభలో రైతుల తీర్మానం

**బోధన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) :** యూరియా రవాణా చార్జీలను తొలగించడంతో పాటు యాప్ ను తొలగించి పాత పద్ధతిలోనే ఎరువులను సరఫరా చేయాలని సాలూర మహాజన సభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సాలూర సహకార సంఘం మహాజన సభ సోమవారం సంఘ అధ్యక్షుడు అల్లే జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో 2025-26 సంవత్సరం వార్షిక నివేదిక సంఘ ఇంచార్జి సెక్రటరీ సంజీవ్ చదివి వినిపించారు. 2025-26 వార్షిక నివేదిక, అడిట్ రిపోర్ట్ ను రైతులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన బైలా ఆమోదం 3.ఎరవుల యాప్ తొలగించాలని, యూరియా రవాణా ఛార్జి తొలగించా?లని, డ్రోన్ కొనుగోలు చేయాలని, వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల తీర్మానించారు. ఈ సమావేశంలో సహకార సంఘం ఇన్చార్జి కార్యదర్శి సంజీవ్, సంఘం డైరెక్టర్లు డి. సందీప్ రెడ్డి, బి. శివకాంత్ పటేల్. ఎం. గంగారాం, కె. రామకృష్ణ, బి. దేవేందర్ పటేల్, సంఘ సభ్యులు,రైతులు, అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపల్ పరిధిలో

## 99 ఏళ్ల లీజు ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో ఆర్డీవోకు ఫిర్యాదు

**బోధన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) :** బోధన్ మున్సిపల్ పరిధిలో 99 ఏళ్ల లీజు ఆస్తుల రికార్డుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో ఆర్డీవో విజయ కుమారికి ఫిర్యాదు చేశారు. 99 సంవత్సరాల లీజు కింద ఉన్న మున్సిపల్ భూములు, భవనాలు, ఇతర ఆస్తులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల భవిష్యత్‌లో వాటి విషయంలో వివాదాలు, అక్రమాలు లేదా రికార్డుల తారుమారుకు అవకాశం ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. బోధన్ పట్టణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ఆస్తుల పరిరక్షణ అత్యంత కీలకమని తెలిపారు. ఫిర్యాదులో ప్రధానంగా బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని 99 సంవత్సరాల లీజు ఆస్తులన్నింటిపై సమగ్ర విచారణ జరిపి, పూర్తి వివరాలను సేకరించాలని కోరారు. లీజు ఆస్తులకు సంబంధించిన పాత రికార్డులను వెంటనే డిజిటలైజ్ చేసి భద్రపరచాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్‌లో రికార్డులు తారుమారు కాకుండా సురక్షితమైన కేంద్రీకృత రికార్డు వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.లీజు భూముల్లో ఉన్న ఆక్రమణలను గుర్తించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బోధన్ పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 99 ఏళ్ల లీజు ఆస్తులు భవిష్యత్‌లో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా వాటి యాజమాన్య, లీజు, రెవెన్యూ రికార్డులను పారదర్శకంగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అధికారులు ఈ అంశంపై సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు పెరక రామకృష్ణ, దళిత జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంధం రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు జూనైద్ అహ్మద్ ఖలీల్, కార్మిక విభాగం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్ తదితరులు కోరారు.



## కరీంనగర్‌లో ఘనంగా

## ‘శాతవాహన గ్రామీణ సంత’ ప్రారంభం

### స్వదేశీ ఉత్పత్తులు, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా 40 స్టాల్స్‌తో ఏర్పాటు

### ముఖ్య అతిథిగా - ప్రధాన వక్త గా హాజరైన జిల్లా సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సోమవారం రోజున కరీంనగర్ పట్టణంలోని రెవెన్యూ గార్డెన్స్‌లో ‘శాతవాహన గ్రామీణ సంత’ ఘనంగా ప్రారంభమైంది. గ్రామ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ గ్రామీణ సంత నగర ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శనలో వివిధ రకాల గ్రామీణ ఉత్పత్తులతో కూడిన మొత్తం 40 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. చేనేత వస్త్రాలు, సేంద్రియ (ఆర్గానిక్) ఆహార పదార్థాలు, మట్టి పాత్రలు, హస్తకళలు, మూలికా ఆరోగ్య ఉత్పత్తులు ఈ సంతలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా, ప్రధాన వక్త గా హాజరైన జిల్లా సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి పెండ్యాల కేశవరెడ్డి, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ విక్రమ్ సింగ్ ఠాకూర్ లు మాట్లాడుతూ... దేశీయ ఉత్పత్తులను ఆదరించడం ద్వారా స్థానిక చేతివృత్తుల వారికి, గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. నేటి ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో రసాయనాలకు దూరంగా ఉంటూ, ప్రకృతి సిద్ధమైన స్వదేశీ వస్తువులను వాడటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం, పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఇలాంటి పర్యావరణ హిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ గ్రామీణ సంత కరీంనగర్ ప్రజలకు నూతన అనుభూతిని పంచుతుందని, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సంయోజక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి, సహకార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్. శంకరయ్య, గ్రామ భారతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ గాలి పెల్లి నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కూర్మాచలం మునిందర్, ఉపాధ్యక్షులు క్యాస మధు, కార్యదర్శి గొల్లె తిరుపతి, శివనాథుల స్వప్న, గ్రామ వికాస్ జిల్లా సంయోజక్ నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)సెప్టెంబర్ 28:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ కాలనీ, 18వ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ నగర్‌లోని భవాని గార్డెన్‌లో స్థానిక కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. చీరలను అందుకున్న మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు వారికి మరింత ఉపయోగపడేలా స్థానికంగా సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.18వ డివిజన్‌లో అర్హులైన మహిళలకు చీరల పంపిణీ సజావుగా జరిగేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, మారం కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా స్థానికంగా సందడి నెలకొంది.

# మహిళా సాధికారతకు పెద్దపీట: ఇందిరమ్మ చీరల పంపిణీ

## సంతోష్‌నగర్‌లో అర్హులైన మహిళలకు చీరల పంపిణీ

యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి)
గౌరవ ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు, నగర మేయర్ శ్రీ మహంకాళి స్వామి గారి సహకారంతో రామగుండం నగరంలోని 19వ డివిజన్ సంతోష్‌నగర్‌లో ఇందిరా మహిళా శక్తి?ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



**మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు**

ఈ సందర్భంగా కార్పొరేటర్ మారెల్లి సుశీల రాజిరెడ్డి మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేయడం ద్వారా వారి ఆనందంలో భాగస్వాములయ్యామని తెలిపారు. మహిళల సంక్షేమం, గౌరవం, ఆర్థిక భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యంగా మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు.

**నాయకులు, మహిళల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, డివిజన్ అధ్యక్షుడు మార్కరాజు, నాయకులు బొల్లం రాజు, యూత్ కాంగ్రెస్ పూజారి రాకేష్, ఎస్.కె. ఇమామ్, సింగం ప్రకాష్, ఆర్.పి. నాగమణి, పూసల రజిత, మహిళలు పద్మ, షమీం, 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మేకల అజయ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రిటైర్డ్ సింగరేణి కార్మికులకు భీమ సౌకర్యం కల్పించాలి

మంథని, సెప్టెంబర్ 28, (జనంసాక్షి) :
రిటైర్డ్ సింగరేణి కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నూనె రాజేశం ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం మంథని స్టేట్ బ్యాంక్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. రిటైర్డ్ సింగరేణి కార్మికులకు స్టేట్ బ్యాంకులో 70 సంవత్సరాల లోపు వారికి మాత్రమే 30 లక్షల ఇన్సూరెన్స్ వర్తింప చేస్తున్నారని, 70 సంవత్సరాల పైబడిన వారికి మాత్రం వర్తింప చేయడం లేదని, వారికి కూడా వర్తింపచేసేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. స్టేట్ బ్యాంకు తోపాటు అన్ని బ్యాంకులలో ఇన్సూరెన్స్ వర్తింపచేయాలని కోరారు. అనంతరం అనారోగ్యం కారణంగా బాధపడుతున్న రిటైర్డ్ సింగరేణి కార్మికుడు కొవ్వూరి రాజలింగు ను తోటి రిటైర్డ్ కార్మికులు పరామర్శించి, ధైర్యం చెప్పారు. సింగరేణి సంస్థ రిటైర్డ్ కార్మికులకు పెరుగుతున్న ధరల అనుగుణంగా మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ రివైజ్ చేయాలని జీవో 1998 ఉన్నప్పటికీ గత 26 సంవత్సరాలు నుండి పెన్షన్ రూపాయి కూడా పెరగడం లేదని, సింగరేణి సంస్థ ఈ విషయం పైన ఆలోచించి రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెసిడెంట్ పోరెడ్డి వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ వేపచెట్టి రాజన్న, జనరల్ సెక్రటరీ కొవ్వూరి రాజలింగు, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు అప్పల మల్లయ్య, భీముని రాములు, బజార్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తిని చాటిన ప్యారడైజ్ సినిమా..!

- నాడు నీళ్లు..నిధులు..ఉద్యోగాల కోసం పోరాటం జరిగితే..
- ఈ సినిమా ఓ జాతి గుర్తింపు కోసం చేసిన ప్రయత్నం
- సినిమాలో కేసీఆర్ పాత్రతో గొప్ప సందేశం చూపించారు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ 28, (జనంసాక్షి) :
మా నీళ్లు.. మా నిధులు.. మా ఉద్యోగాల కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమం ఎలా సాగిందో అదే తరహాలో ఒక జాతి గుర్తింపు కోసం జరిగిన పోరాటాన్ని చూపించిన ప్యారడైజ్ సినిమా ఉద్యమ స్ఫూర్తిని చాటిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖనిలోని రాజేష్ టాకీస్‌లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ తో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్యారడైజ్ సినిమాను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరిఖనికి చెందిన సింగరేణి బిడ్డ ఓదెల శ్రీకాంత్ తీసిన ఈ సినిమా అద్భుతంగా సమాజానికి ఒక సందేశం ఇస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం ఏ విధంగా కొనసాగిందో, అదే విధంగా మాకు గుర్తింపు కావాలని చేసిన పోరాటాన్ని ఈ సినిమా ద్వారా చూపించారన్నారు., ఈ దేశంలో పుట్టిన బిడ్డలుగా గుర్తింపు లేని అనేక మంది ఉన్నారని, ఇప్పటి వరకు కూడా కొన్ని ప్రాంతాలల్లో గుర్తింపు కోసం ఎదురు చూస్తున్నారని, కొండల్లో కోనల్లో గిరిజన బిడ్డలు, ఇంకా కూడా గుర్తింపు లేకుంటా ఉన్నటువంటి పరిస్థితులు ఈ సమాజానికి చాలాగా తెలియదన్నారు. దేశంలో గుర్తింపు లేకున్న వాళ్ల కోసం దేశంలో ఉన్నటువంటి ప్రజాస్వామ్యవాదులు గుర్తించాలని సూచించారు. ఈ సినిమాలో మాజీ సీఎం కేసీఆర్ ఎలాగైతే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి మలిదశ ఉద్యంలో తెలంగాణ సాధించుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం జరిగిన ఉద్యమాన్ని ఒక సందేశంగా చూపిస్తూ కేసీఆర్ ద్వారానే వచ్చినట్లుగా కనబడుతుందన్నారు. కేసీఆర్ దేశానికి ప్రపంచానికి గాంధేయ మార్గంలో అనేక సమస్యలు పరిష్కరించారని చూపించినారో వారి పాత్ర ద్వారా మళ్లీ ఒకసారి నేటి యువతకి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా శ్రీకాంత్ తీసిన ఈ సినిమా ఉందన్నారు. శ్రీకాంత్ ఓదెల గొప్ప డైరెక్టర్‌గా ఎదుగాలని, సింగరేణి బిడ్డగా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్తూ ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## భగత్ సింగ్ జయంతి సందర్భంగా

# మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

హుజురాబాద్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :
సోమవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) లో భారత స్వతంత్ర సమరయోధుడు, త్యాగానికి, ధైర్యానికి, దేశభక్తికి ప్రతీకైనా భగత్ సింగ్ జయంతి సందర్భంగా ప్యానెల్ స్క్రీన్ పై ఎల ఆయన చిత్రపటాన్ని చూసి గీయడం అనే చిత్రలేఖన పోటీలు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో మంచి ప్రతిభ కనబరచిన మొదటి నలుగురు విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. రాధా రాణి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, భగత్ సింగ్ విప్లవ చరిత్రను విద్యార్థులకు తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో, సమాజంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే స్వాతంత్ర సమరయోధులు దేశ నాయకుల ముఖ్యమైన రోజులలో వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం చిత్రలేఖనంలో మంచి నైపుణ్యం ప్రదర్శించిన జి. సాంబరాజు, జి. హర్షవర్ధన్, పి. శ్రీరామ్, కె. లహరి లను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు. సంపత్, రిటైర్డ్ మండల విద్యాధికారి ఇలా సాగరం వీరస్వామి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, రిటైర్డ్ టీచర్ తిరునగరి రమేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# మండలంలోని 17గ్రామాల్లో ముగిసిన కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్షుల ఎన్నిక సమావేశాలు..

**కార్యకర్తల పోటాపోటీ..ఒక్కో గ్రామ కమిటీ అధ్యక్ష స్థానానికి 5నుండి 10మందికిపైగా పోటీ..**

**అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్న మండల అధ్యక్షుడు అందే సురేష్..**

చిగురుమామిడి సెప్టెంబర్ 28(జనంసాక్షి):
చిగురుమామిడి మండల పరిధిలోని 17గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షుల ఎన్నికల సమావేశాలు సోమవారంతో ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.పార్టీ గ్రామ కమిటీల బలోపేతమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశాలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమం,అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రతి గ్రామంలోనూ కార్యకర్తలు పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటాపోటీగా పేర్లు ఇవ్వడంతో గ్రామ శాఖ అధ్యక్ష పదవుల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.పార్టీలో ఉన్న ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తూ, ఒక్కో గ్రామంలో అధ్యక్ష స్థానం కోసం దాదాపు 5నుండి 10మందికి పైగా తమ పేర్లను నమోదు చేసుకోవడం విశేషం.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,డిసిసి జిల్లా కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి,సాంబారి బాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల అజయ్ కుమార్ గౌడ్ సంయుక్తంగా పాల్గొని మాట్లాడారు.మండలంలోని 17గ్రామాలలో కార్యకర్తల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను,వారి పేర్లను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళతామని నాయకులు స్పష్టం చేశారు.అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలోనే సమర్థులైన నాయకులకు గ్రామ శాఖల అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తామని వారు వెల్లడించారు.పార్టీ గెలుపు కోసం,బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యమత్యంతో పనిచేయాలని ఈ సందర్భంగా అందే సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్,సీతారాంపూర్ సర్పంచ్ గోగురి లక్ష్మి మురహరి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు తేలు వెంకన్న,వంగ కనకయ్య, వార్డు సభ్యుడు పోతర్ల శివాంజనేయులు, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ జిల్లాల రమేష్, నాయకులు గుడిసె మల్లికార్జున్, నరసింహారెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి, కక్కర్ల సంపత్,బెజ్జంకి ఆంజనేయులు, సురుగురి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

○తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై సీఎం స్పష్టత ఇవ్వాలి

○తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా చైర్మన్ గజ్జెల దేవరాజ్

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**

2019-2024 మధ్య కాలంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా చైర్మన్ గజ్జెల దేవరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ప్రజా అవసరాల కోసం పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్లు తమ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితిలో ఇక కాలయాపన చేయకుండా ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని. అలాగే తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కూడా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిరిసిల్లకు వచ్చే ముఖ్యమంత్రి ముందుగా పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలని, తరువాతే సభ నిర్వహించాలని గజ్జెల దేవరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు బుస వేణు, రాచర్ల వెంకన్న, మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ పత్తిపాక పద్మశంకర్, మాజీ ఎంపీపీ పూసపల్లి సరస్వతి, మాజీ జెడ్పిటిసి గుగులోతు రేణ, జేఏసీ రాష్ట్ర నాయకురాలు కర్నే లక్ష్మి, మడుగుల వనజ, ఎస్.కె సికిందర్, తిరునరహరి భానుమూర్తి తదితర జేఏసీ ఉద్యమకారులు పాల్గొన్నారు.






## చదువుకు వయసు అడ్డుకాదు మహిళా సంఘాలకు ఉల్లాస్ అవకాశం

**రుద్రంగి సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**

సమాజంలో చదువుకు దూరమైన పెద్దలకు అక్షర జ్ఞానం అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తోంది. పదిహేను సంవత్సరాలు నిండిన చదువురాని వారికి చదవడం, రాయడం, లెక్కలు నేర్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం.దీనిని దీనిని నవభారత్ సాక్షరత కార్యక్రమం అని కూడా పిలుస్తారు.సోమవారం రుద్రంగి మండలంలోని అడ్డబోర్ తండా గ్రామంలో సర్పంచ్ మంజుల రాజు ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...అడ్డబోర్ తండా గ్రామ మహిళా సంఘ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే ఉల్లాస్ పరీక్ష రేపు మన గ్రామము లోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 7 గంటలకు నిర్వహిస్తున్నారు.కావున ప్రతిమహిళా సంఘం సభ్యురాలు హాజరు అయి పరీక్ష రాయాలని కోరుతున్నాము.పాస్ అయితే సర్టిఫికెట్ వస్తుంది.మీకు ఒక విద్యార్హత పొందుతారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రెండు వేల ఇరవై రెండు నుండి రెండు వేల ఇరవై ఏడు వరకు ఈ పథకం కొనసాగనుంది.ఇందుకోసం వెయ్యి ముప్పై ఏడు కోట్ల తొంభై లక్షల రూపాయలు కేటాయించారు. ఈ ఏడాదికి నూట అరవై కోట్ల రూపాయలు విడుదల చేశారు.ఈ పథకంలో ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు.అక్షరాలు,అంకెల పునాది జ్ఞానం,జీవన అవసరాల మెలకువలు,ప్రాథమిక చదువు, చేతివృత్తుల నైపుణ్యాలు,నిరంతర విద్య వీటిలో ఉన్నాయి.

## సమిష్టి సహకారంతో సంఘ అభివృద్ధి

రైతులకు మెరుగైన సేవలు అందిస్తాం

గంభీరావుపేట సింగిల్ విండో చైర్మన్ వేషాల వెంకటి




**గంభీరావుపేట, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**

రైతులు, సభ్యుల సమిష్టి సహకారంతోనే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని గంభీరావుపేట సింగిల్ విండో చైర్మన్ వేషాల వెంకటి అన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన సింగిల్ విండో మహాజన సభ నిర్వహించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలు కటకం మృత్యుంజయం, కేకే మహేందర్ రెడ్డితో పాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ముందుకు రావాలని, సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ కోసం సంఘ పరిధిలోని 750 మంది సభ్యులు రూ.2 వేల చొప్పున చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 450 మంది చెల్లించారని తెలిపారు. గతంలో మాదిరిగానే రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే ఆరబెట్టుకోవాలని, జియో ట్యాగింగ్ అందుబాటులోకి వస్తున్నందున కేంద్రాల్లోనే తూకాలు నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, ప్రత్యేక అధికారి రాములు, డైరెక్టర్లు, వ్యవసాయ సహకార సంఘ బృందం, అక్క పెల్లి నాగరాజు, దేవేందర్, నరేందర్ నవీన్ పాల్గొన్నారు.



## కబ్జా భూములపై శ్వేత పత్రం విడుదల చేయాలి

బి.ఆర్.ఎస్ పార్టీజిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**

గత బి ఆర్ ఎస్ హాయంలో సిరిసిల్లను ఎలా అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు.అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయినా,ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు.అసెంబ్లీ లో 8 వేల ఎకరాలు కబ్జా చేశారని, 2400 ఎకరాలు రికవరీ చేశారని సి ఎం రేవంత్ రెడ్డి,మా బి ఆర్ ఎస్ నేతల పేర్లు చెప్పారని,వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలని,లేనియెడల సిరిసిల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేసిననేతన్నలకు మేలు చేయాలన్నారు.సి ఎం హోదా లో వచ్చినప్పుడు భూతు మాటలు మాట్లాడకుండా ఇచ్చిన 6 గ్యారంటీ లు, 420 హామీలు అమలు చేయాలని అన్నారు రేవంత్ రెడ్డి అనువుగాని హామీలు ఇచ్చి మోసం చేశారని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు విమర్శించారు. సిరిసిల్ల లో బి ఆర్ ఎస్ కు చెందిన 27 మంది కౌన్సిలర్ లను గెలిపించి, మున్సిపల్ కు కానుకగా ప్రజలు ఇచ్చారన్నారు. మల్లపేట రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ద్వారా నీళ్లు తీసుకుపోయే లా చేశామని, మిగిలిన పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.రైతు బంధు రూ.15 వేలు రైతుల ఖాతాల్లో వేయాలని.రైతు బీమా కొనసాగించి,ప్రీమియం పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు.మధ్య మానేరు ప్రాజెక్టు ను 2008 లో వైఎస్ఆర్ పూర్తి చేస్తామని చేయలేదని,కేసీఆర్ సి ఎం కాగానే పూర్తి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాసితులకు హామీలు ఇచ్చి విస్మరించారని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, న్యాల కొండరాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, బొల్లి రామ్మోహన్ , జక్కుల నాగరాజు యాదవ్,కౌన్సిలర్లు, మధ్యమానేరు గ్రామాల ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోనే సమాజంలో గౌరవం,ఉజ్వల భవిష్యత్తు..

కౌన్సిలర్ తూమ్ మధు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ స్వంత డబ్బులతో విద్యార్థులకు టై,ఐడి కార్డ్స్ , బెల్టులను తెప్పించి కౌన్సిలర్ తో మధు ద్వారా విద్యార్థులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ తూమ్ మధు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ టై, ఐడి కార్డ్స్, బెల్టులను పంపిణి చేయడం అభినందనీయమన్నారు. చదువు ద్వారా లోకజ్ఞానం, విచక్షణ జ్ఞానం పెరుగుతాయని,నాణ్యమైన విద్య మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిస్తుందన్నారు.విద్య మనిషికి ఆత్మవిశ్వాసాన్ని, మంచి ప్రవర్తనను నేర్పుతుందని,కుటుంబంలో ఆర్థిక భద్రత ఏర్పడి,పేదరికం తొలగిపోవడానికి చదువే మొదటి మెట్టు అన్నారు. చదువుకున్న వారితోనే సమాజంలో సమానత్వం, శాంతి మరియు దేశ అభివృద్ధి సాధ్యమవుతాయని,ఉజ్వల భవిష్యత్తు కోసం విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, చదువులో రాణించి తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ,కంకెల్వార్ మోహన్,అంగన్వాడి ఉపాధ్యాయు రాలు లిక్కిడి మంజుల,పులి శారద విద్యార్థులు పాల్గొన్నారు.

## నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతరు..!

- ప్రజల్లో చైతన్యం కోసం యువకుల పాదయాత్ర అభినందనీయం
- భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్
- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్



**మంథని, సెప్టెంబర్ 28, (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ నియంత పాలనకు ప్రజలే చరమగీతం పాడుతారని భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన బుర్ల వెంకటేష్, కొండ వెంకటేష్, లక్కేపూర్ గ్రామానికి చెందిన మంథని బన్నీ పాల్ లు మంథని నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు చేపట్టిన పాదయాత్రను మంథనిలోని అంబేద్కర్ చౌరస్తాలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తో కలిసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందని, అయితే రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంతో పాటు మంథనిలో నియంత పాలన పోవాలని కోరుతూ యువకులు గొప్పగా ఆలోచన చేయడం అభినందనీ యమన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు మాట్లాడే అవకాశం కూడా కల్పించడం లేదని, ప్రతిపక్షాలు ఎవరికి ఆటంకం కల్గించకపోయినా ఇక్కడ మాత్రం నియంత పాలనను కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు గొంతువిప్పితే పోలీస్ నిర్బంధాలు దాడులు చేస్తు న్నారని వారు అన్నారు. ప్రజలు మేల్కోవాలని, యువతలో చైతన్యం రావాలని వారు పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంథనిలో ఎమ్మెల్యేగా బహుజన బిడ్డ పుట్ట మధన్న గెలువడం ఖాయమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిస్తే ప్రజావంచన పాలన చేస్తున్నారని, ఈ పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని యువకులు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.



## రోడ్ల సమస్యల పరిష్కారానికి రెండో రోజు పాదయాత్ర

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి): మండలంలోని రోడ్లు, వంతెనల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండో రోజు కొనసాగింది. వల్లంపట్ల అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఒగులాపూర్ మీదుగా సిరిసిల్లకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని ప్రధాన రహదారులకు మరమ్మతులు చేపట్టాలని, అనంతారం బ్రిడ్జి, ఒగులాపూర్ కెనాల్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, యువకులు, ప్రయాణికులు పాల్గొని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

## జాతీయస్థాయి కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థులకు ఏసీపీ అభినందనలు

**క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలని ఏసీపీ మడత రమేష్ సూచన**




యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి) సెప్టెంబర్ 28: కాజీపేటలో ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే పోటీల్లో స్థానిక 8వ కాలనీకి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. మూడు గోల్డ్ మెడల్స్‌తో పాటు ఒక బ్రాంచ్ మెడల్ సాధించి సత్తా చాటారు. షాడో షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మారుపాక సంపత్ ఆధ్వర్యంలో నిత్యం శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఈ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. స్పందన పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుచిత్ర, 3వ తరగతి విద్యార్థిని నిత్యశ్రీ గోల్డ్ మెడల్స్ సాధించారు. 5వ తరగతి చదువుతున్న అశ్విత్ కొమిటి విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించాడు. సెయింట్ క్లేర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న రాజ్ యాదవ్ కూడా గోల్డ్ మెడల్ సాధించి ప్రతిభను చాటాడు. ఈ సందర్భంగా సోమవారం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏసీపీ మడత రమేష్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. క్రీడల్లో రాణించడంతో పాటు చదువులోనూ ముందంజలో ఉండి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఏసీపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పందన పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, సంతోష్, సతీష్, పీఈటీ సాయి వర్షిని తదితరులు పాల్గొన్నారు.



## చేతివృత్తులతో పర్యావరణ పరిరక్షణకు మహేంద్ర సంఘం కృషి: జాజాల రమేష్

ధర్మపురి, జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 28(జనంసాక్షి) : ధర్మపురి మండలంలోని నేరెళ్ళ గ్రామ మహేంద్ర సంఘం ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో చైర్మన్‌గా గెలుపొందిన మామిడిపెల్లి, ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు మామిడిపెల్లి గోపాల్, ప్రధాన కార్యదర్శి మామిడిపెల్లి రాయనర్స్, కార్యదర్శి వేముల సురేష్, కోశాధికారి మామిడిపెల్లి సత్తయ్యలను కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్ శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మహేంద్ర సంఘం వృత్తిదారులు రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే వివిధ వస్తువులను తయారు చేస్తూ సమాజానికి సేవ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తమవంతు తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. సంప్రదాయ చేతివృత్తులను కాపాడుకుంటూ సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహేంద్ర సంఘం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.




## టౌన్ పోలీస్ స్టేషన్ ముందు తాగుబోతు వీరంగం.. రోడ్డుపై పడుకుని హల్‌చల్

కరీంనగర్, క్రైమ్ సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ) : కరీంనగర్ పట్టణంలో ఓ తాగుబోతు తీవ్ర అలజడి సృష్టించాడు. పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై నడుము వాల్చి, పడుకుని హల్‌చల్ చేశాడు. అతడి చేష్టల వల్ల రోడ్డుపై వెళ్లే బస్సులు, ఇతర వాహనాలు తీవ్రంగా నిలిచిపోయాయి. సుమారు అర గంట పాటు అతను రోడ్డుపైనే రచ్చ చేయడంతో గమనించిన పోలీసులు స్పందించి, అతడిని పక్కకు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే సదరు వ్యక్తి పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. "నన్ను కొట్టి, నా దగ్గరున్న పదివేల రూపాయలు బలవంతంగా లాక్కున్నారు.. నా డబ్బులు నాకు ఇప్పించండి" అని పోలీసులను డిమాండ్ చేస్తూ హంగామా చేశాడు. అంతేకాకుండా, "మీరు చెప్పకపోతే మీ సార్‌తోనే మాట్లాడతాను" అంటూ రచ్చ రంబోలా చేశాడు. ఈ దృశ్యాన్ని చూసేందుకు జనం పెద్ద సంఖ్యలో గుమిగూడారు. చివరకు పోలీసులు అతడిని రోడ్డుపై నుంచి పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించినప్పటికీ, అతడు పోలీసులతో ప్రవర్తించిన తీరు చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



## అంధ విద్యార్థుల కోసం జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్

కరీంనగర్ కల్చరల్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) దృష్టిలోపం ఉన్న విద్యార్థులు ప్రకృతిని ఇంద్రియాల ద్వారా అనుభవించేలా పారమిత ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో జీవవైవిధ్య సెన్సరీ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు పి.ప్రశాంత్ ఆధ్వర్యంలో, ప్రాజెక్ట్ హెడ్, ఎకో క్లబ్ మెంటర్లు లలిత్ మోహన్ సాహు, అనిల్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు కె.ఆరుష్, ఎం.ఆదిష్, ఈ.రితీష్, ఏ.శ్రీవర్ధన్, జె.సాయి సన్విత్ నిధులు సమీకరించి సుమారు 200 మొక్కలను అందించారు. తులసి, లెమన్‌గ్రాస్, మల్లె, గులాబీ, పుదీనా, కరివేపాకు, వేప, తెల్లకలువ తదితర ఔషధ, సుగంధ మొక్కలను గార్డెన్‌లో నాటారు. పక్షులు, సీతాకోకచిలుకలను ఆకర్షించే మొక్కలను కూడా ఎంపిక చేశారు. 'టచ్ అండ్ ఫీల్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు మొక్కల ఆకులను తాకి వాటి లక్షణాలను తెలుసుకున్నారు. ప్రకృతి గీతాల ద్వారా మొక్కలు, పక్షులు, కీటకాలు పర్యావరణ సమతుల్యతలో పోషించే పాత్రను వివరించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ, విద్య అంటే కేవలం పోటీల్లో విజయం సాధించడం మాత్రమే కాదని, కరుణ, మానవత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించడం కూడా విద్యలో భాగమని అన్నారు. దృష్టిలోపం ఉన్న పిల్లలకు ఈ సెన్సరీ గార్డెన్ ప్రకృతిని అనుభవించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయకర్తలు శ్రీనాథ్, చంద్రసేన, ప్రాజెక్ట్ హెడ్ లలిత్ మోహన్ సాహు, అనిల్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## సిరిసిల్లలో సీఎం పర్యటన కేటీఆర్ లో మొదలైన టెన్షన్...?

ముస్తాబాద్ సెప్టెంబర్ 28( జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో కేటీఆర్ దోచుకున్నది చాలదా సిరిసిల్ల జిల్లాలో అభివృద్ధి చేసింది ఏమీ లేదు. కమిషన్లకు తప్ప ఏం లేదు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అన్న ముఖ్యమంత్రి మాట తప్పుడు కల్వకుంట్ల నాయకులు మాత్రం తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం దోచుకున్నారు. అది యావత్ ప్రజలకు తెలుసు సిరిసిల్ల జిల్లాకు ముఖ్యమంత్రి వస్తుండంటే కేటీఆర్ కు వణుకు పుట్టింది. ప్రభుత్వ భూమిని లాక్కున్నది ఎవరంటే బిఆర్ఎస్, అది అందరికీ తెలుసు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిరిసిల్లలో చేనేతను ఆదుకునేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది. కరెంటు బకాయిలు కూడా చెల్లించని బిఆర్ఎస్ ప్రజలు గమనిస్తున్నారు ఎవరు ఏం చేశారనేది ప్రజలే చూసుకుంటారు. ఈనెల 30న ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి మండల ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి సిద్ధంగా ఉన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లులు గుర్తించడానికి ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, అరుట్ల మహేష్ రెడ్డి, రంజాన్ నరేష్, బండారి సాయికుమార్, దుబ్బాక రాజు, నరేష్, బాల్రెడ్డి, మచ్చ కొండయ్య, నల్ల బిక్షపతి, తలారి నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగునీటి ఎద్దడి తీర్చాలని ప్రజావాణిలో చిప్పలపల్లి రైతులు ఫిర్యాదు



ముస్తాబాద్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో 1500 జనాభా గొల్ల గ్రామాలలో సుమారు వెయ్యికి పైగా ఎకరాల్లో వరి పంటలు వేశారని చేతికందే పంటలకు నీరు లేక కళ్ళముందే ఎండే పరిస్థితి ఏర్పడిందని అధికారులు స్పందించి నీటి మార్గం చూపాలని సోమవారం మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో రైతులు మాట్లాడుతూ మా గ్రామం పైభాగం నుండి మల్లన్న సాగర్ కాలువ వెళుతున్న కింది ప్రాంతం నుండి ఎగువ ఎగువమానేరు కాలువ వెళ్తున్న గ్రామానికి భూగర్భజలాలు అందక 600 నుంచి 1000 ఫీట్ల బోర్లు వేసిన నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నో కష్టాలు పడి అప్పులు చేసి పంటలు వేసిన రైతులు భూగర్భ జలాలు అడుగంటి చేతికందే తరుణంలో సాగునీరుకు ఇబ్బంది కలుగుతుందని అధికారులు స్పందించి ఎలాగైనా సాగునీరు అందేలా చూడాలని మా అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి బోరుబావులు వేసిన చుక్క నీరు కూడా రావడం లేదు వేసిన పంటలను కాపాడాలని అధికారులను కోరారు ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని చిప్పలపల్లి గ్రామస్తులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడి చెర్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్ గాడి చర్ల రామచంద్రం మండల రజక సంఘం అధ్యక్షుడు సుద్దాల దేవయ్య మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొమ్మెట రాయమల్లు జంగ ప్రభాకర్ రెడ్డి పురం రాజిరెడ్డి శ్రీనివాస్ జిల్లా శ్రీనివాస్ జిల్లా శ్రీనివాస్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

# అవినీతికి కేరాఫ్ ఇందూరు బల్దియా



◆కార్పొరేషన్ బడ్జెట్లో కోట్లు..పనులు మాత్రం శూన్యం..
◆ప్రభుత్వం,మేయర్, పీసీసీ అందరూ కాంగ్రెస్సే..
◆అయినా అభివృద్ధి ఎక్కడా.. బల్దియాపై పోరు ఉద్యమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ ఫైర్..
◆ర్యాలీగా కార్పొరేషన్ కార్యాలయానికి ఎమ్మెల్యే కార్పొరేటర్లు కమిషనర్ తీరుపై అసహనం
◆తీవ్ర ఉద్రిక్తత..కార్యాలయం ముందు బైఠాయింపు..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనం సాక్షి:
అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిజామాబాద్ కార్పొరేషన్ మారిందని, ప్రతి బడ్జెట్ మీటింగ్ లో కోట్లు కేటాయిస్తారు కానీ పనుల కోసం రూపాయి ఖర్చు చేయడం లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మండిపడ్డారు. ఎమ్మెల్యేతో పాటు బీజేపీ కార్పొరేటర్లు సోమవారం నగరంలోని ధర్నా చౌక్లో బీజేపీ పోరు ఉద్యమం చేపట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అభివృద్ధి కోసం ఒక ఎమ్మెల్యే గా ఉండి కూడా ధర్నా చేస్తున్నానంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. కార్పొరేషన్లు 150 కోట్ల ఆదాయం, 94 కోట్ల మిగులు బడ్జెట్ ఉన్నా ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలించినా..మేయర్ వాళ్లే ఉన్నా అభివృద్ధి చేయలేకపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ అభివృద్ధి కొరకు 200 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు విడుదల చేయలేరన్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా ఇక్కడి మేయర్ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారన్నారు. నిజామాబాద్ ప్రజలకు నిధులు కాగితాలపై కనిపించడం అవసరం లేదు. ఆ నిధులతో చేసిన రోడ్డు కనిపించాలి, నిర్మించిన డ్రైనేజీలు కనిపించాలి, వెలిగే దీపాలు కనిపించాలన్నారు. కమిషనర్ కు అనేకసార్లు కలిసి లేఖలు అందించినా స్పందించకపోవడం తగదన్నారు. బడ్జెట్ లో డివిజన్ల అభివృద్ధి కొరకు 35 కోట్లు కేటాయించినా..ఇప్పటి వరకు ఒక్క డివిజన్ కు కూడా రూపాయి కేటాయించలేదన్నారు.
అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ... ఇందూరు అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ కలిసి నిధులు తీసుకొస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని పథకాల్లో కేంద్రం వాటా ఉందన్నారు. మాధవ నగర్ వంతెనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయక పోవడం తో పనులు నిలిచిపోయాయన్నారు. ఇందూరు అభివృద్ధి కొరకు గెలిచిన ఎమ్మెల్యేకు నిధులు ఇవ్వకుండా ఓడిన షబ్బీర్లుకి మహేష్ కుమార్ గౌడ్కు పెత్తనం ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు.

**కార్పొరేషన్ ముట్టడి.. ఉద్రిక్తత..**
బల్దియా సమస్యల పరిష్కారానికి, కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ధర్నాచౌక్ లో ధర్నా అనంతరం కార్పొరేషన్ కార్యాలయ ముట్టడికి బయలుదేరారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ఎమ్మెల్యే, బిజెపి కార్పొరేటర్లు మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ధన్ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ వచ్చే వరకు జరిగేది లేదని హెచ్చరించి బైఠాయించారు. అనంతరం కమిషనర్ దిలీప్ కుమార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు 28 మంది, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఆయా మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మతోన్మాద, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి
### సిపిఐ నగర్ కార్యదర్శి సుధాకర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనంసాక్షి:
నిజామాబాద్ రాష్ట్రపతి రోడ్లో గల భగత్ సింగ్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధులు షహీద్ భగత్సింగ్ పోరాట స్ఫూర్తితో మతోన్మాద, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజ నిర్మాణానికి యువత ముందుకు సాగుతూ ఉద్యమించాలని, స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేస్తూ బ్రిటిషర్ల ఉరికంబాన్ని ముద్దాడి అమరత్వం పొందిన విప్లవ ధృవతార షహీద్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో నేటి సమాజంలో అసమానతలపై, అందరికీ సమాన హక్కులకై, మతోన్మాదంపై, సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా, దోపిడి, పీడన, అణిచివేత, కుల మతాలు లేని సమ సమాజ స్థాపనకై యువత పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం.స్వరూప రాణి, అలీ ఇమ్రాన్, సాయి, వంశీ,శివ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కమిటీల రద్దుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి
### ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు సరికేల పోశెట్టి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనం సాక్షి:
తాళ్ళరాంపూర్ గ్రామంలో జరుగుతున్న సామాజిక బహిష్కరణలు, వివక్షపై వి డి సి వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బాధితులు మంద కృష్ణ మాదిగను సోమవారం హైదరాబాద్లో కలిశారు. ఈ నేపథ్యంలో నిజామాబాదు జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి ముక్త కంఠంతో ఖండిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం సీనియర్ నాయకులు సరికేల పోశెట్టి మాదిగ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లాకు చెందిన అధికార పార్టీ నేత, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సొంత జిల్లాలోనే దళితులు మరియు ఇతర వర్గాలను సామాజిక బహిష్కరణకు గురి చేయడం దారుణమన్నారు. బాధ్యులపై ఇప్పటి వరకు చట్టరీత్యా చర్యలు తీసుకోక పోవడాన్ని తప్పుబట్టారు. వి డి సి ల నిర్మూలన కోసం త్వరలోనే వి డి సి వ్యతిరేక పోరాట సమితితో కలిసి ఉమ్మడి ఉద్యమం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశం లో మహేష్ మాదిగ, మేకల రాజేందర్ మాదిగ లు పాల్గొన్నారు

## అరవింద్ ఎంపీ గా గెలవడం నిజామాబాద్ జిల్లా దురదృష్టం
### కాంగ్రెస్ తో పోరాడే శక్తి లేక కేసీఆర్ ను తిడుతుండు
### బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనం సాక్షి:
అరవింద్ ఎంపీ గా గెలవడం నిజామాబాద్ జిల్లా దురదృష్ట కరమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. నిజామాబాద్ నగరంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అహంకారం, అవినీతి, అబద్ధానికి అంగి లాగు తొడిగితే అది అరవింద్ అసలు రూపమని ఎద్దేవా చేశారు.అయ్యపేరు చెప్పుకుని 2004 లో కాంగ్రెస్ బీ ఫామ్ లు అమ్ము కున్న అవినీతి బాగోతాలు అరవింద్ మూటగట్టు కున్నాడని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని పగలు పొట్టోడు అని తిడతాడు, రాత్రి పోయి పొర్లు దండలు పెడతడు అని ఆయన వ్యాఖ్యానించారు.బనకచర్లను జనకచర్ల అనే అరజ్ఞాని అరవింద్ అని, నిజామాబాద్ కు నయాపైసా తేలేని చేతకాని దద్దమ్మ అని, అలాంటి చవట సన్నాసి అరవింద్ కు రాష్ట్రం తెచ్చిన కేసీఆర్ గురించి మాట్లాడే స్థాయి ఉందా? అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. రేవంత్ పేటీఎం బ్యాచ్ సభ్యుడు అరవింద్ అని,కాంగ్రెస్ తో పోరాడే శక్తి లేక కేసీఆర్ ను తిడుతుండు అని ఆయన ఎద్దేవా చేశారు.తెలంగాణ ఉద్యమం లో అరవింద్ పాత్ర అణా పైసా కూడా లేదన్నారు.కేసీఆర్ ది ఉద్యమ కుటుంబం, అరవింద్ ది అవినీతి ఫ్యామిలీ అని,అన్నం పెట్టిన కేసీఆర్ గారి చేతికే సున్నం పెట్టిన నీతిమాలిన కుటుంబం అరవింద్ దని ఆయన ఎద్దేవా చేశారు.కేసీఆర్ భూములపై సీఎం రేవంత్ రెడ్డి ఏ అబద్ధాలు చెప్పిండో అవే అబద్ధాలు అరవింద్ కూడా చెప్పిండన్నారు.పసుపు పండేది గల్లీలో పసుపు బోర్డు ఢిల్లీలో అని ఆయన పేర్కొంటూ నయాపైసా నిధులు, ఆఫీసుకు గదులు లేని పసుపు బోర్డు నిజామాబాద్ లో ఎక్కడుందని నిలదీశారు.నోటి దురద మాటలతో కేసీఆర్ ఫ్యామిలీపై విషం కక్కుతున్న అరవింద్ భరతం పట్టడానికి గులాబీ సైన్యం సిద్ధంగా ఉందని జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ విఠల్రావు,సత్యప్రకాష్,లక్ష్మారెడ్డి,కౌన్సిలర్లు నదీమ్,పృథ్వి, అజీమ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగాధర్,రంజిత్,అభిలాష్,మల్లారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 జనం సాక్షి:
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 100 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తరలిరావాలని పిలుపు..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనం సాక్షి)
ఎల్లారెడ్డి మున్సిపల్ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్లోని కార్మిక అంజయ్య భవన్లో లేబర్ కమిషనర్కు వినతిపత్రం అందజేయనున్నట్లు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ( బి ఎన్ ఆర్ కే ఎస్ ) కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మహేష్మేస్త్రి మర్లు సాయిబాబు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నగారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 55 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు రూ.5,000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుడు జీవించి ఉన్నంతకాలం లేబర్ కార్డు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, నకిలీ లేబర్ కార్డులను తొలగించి నిజమైన కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్, మండల, పట్టణ, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న నిజమైన భవన నిర్మాణ కార్మికులందరూ భారీ సంఖ్యలో తరలివచ్చి వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మహేష్మేస్త్రి మర్లు సాయిబాబు పిలుపునిచ్చారు.

# మాదిగ మహిళల హక్కుల సాధనే మన ధ్యేయం గుమ్ముట్ల పద్మ

### కామారెడ్డి జిల్లా మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి సత్తిగారి లక్ష్మి మరియు జిల్లా అధ్యక్షురాలు భానుపురం లావణ్యకు ఘన సన్మానం..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనంసాక్షి): మాదిగ మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ, రాజకీయ మరియు సామాజిక పోరాటాల్లో ముందుండాలని మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ గుమ్ముట్ల పద్మ పిలుపునిచ్చారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆశీస్సులతో.. మాదిగ మహిళా సమైక్య కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన భానుపురం లావణ్య నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీత మాదిగ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం కామారెడ్డి పట్టణంలో మాదిగ మహిళా సమైక్య ఆధ్వర్యంలో నూతన జిల్లా అధ్యక్షురాలు భానుపురం లావణ్య ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గుమ్ముట్ల పద్మ మాట్లాడుతూ మాదిగ మహిళల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం సమైక్య నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, దళిత, మాదిగ మహిళలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని, సమాజంలో తగిన గౌరవం దక్కేలా ప్రతి ఒక్కరూ సైనికులా పనిచేయాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన భానుపురం లావణ్య క్షేత్రస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, మహిళల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తారనే పూర్తి నమ్మకం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభినందన సభలో పలువురు మాదిగ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలుసత్తిగారి బుజ్జి,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామల కార్యదర్శి మహేశ్వరి నాయకురాళ్లు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మలేషియా నుంచి సిరికొండకు మహేష్..

## ఎంపీ అరవింద్ చొరవతో సమస్యకు పరిష్కారం

సిరికొండ, సెప్టెంబర్ 28 (జనంసాక్షి): ఉద్యోగం కోసం మలేషియా వెళ్లి అక్కడ ఇబ్బందులు ఎదుర్కొన్న సిరికొండకు చెందిన చాకలి మహేష్ సురక్షితంగా స్వగ్రామానికి చేరుకున్నారు. ప్రైవేట్ ఏజెంట్ ద్వారా ఉద్యోగం కోసం మలేషియా వెళ్లిన మహేష్‌కు ఉద్యోగంతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. కంపెనీ యాజమాన్యం పాస్‌పోర్ట్‌ను తన వద్ద ఉంచుకోవడంతో స్వదేశానికి తిరిగి రావడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని సిరికొండ బీజేపీ నాయకుల దృష్టికి మహేష్ కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి సహకారంతో సమస్యను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎంపీ చొరవతో సంబంధిత సమస్య పరిష్కారం కావడంతో రెండు రోజుల క్రితం మహేష్ సురక్షితంగా సిరికొండకు చేరుకున్నారు. స్వగ్రామానికి చేరుకున్న మహేష్ ఈ సందర్భంగా తన సమస్య పరిష్కారానికి సహకరించిన బీజేపీ నాయకులు, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఎంపీ ధర్మపురి అరవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో చిక్కుకున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి సహకరించిన ఎంపీకి సిరికొండ బీజేపీ నాయకులు కూడా ధన్యవాదాలు తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే యువత ప్రైవేట్ ఏజెంట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని నాయకులు సూచించారు. వీసా, కంపెనీ వివరాలు, ఉద్యోగ స్వరూపం, జీతం, ఇతర నిబంధనలను పూర్తిగా ధృవీకరించుకున్న తర్వాతే విదేశాలకు వెళ్లాలని కోరారు. ఏజెంట్లకు సంబంధించిన వివరాలను కూడా పరిశీలించి, మోసపూరిత వ్యవహారాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# వార్డు సమస్యలపై చైర్‌పర్సన్ ఆకస్మిక తనిఖీ

### ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలిల మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (జనంసాక్షి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 22, 23, 24వ వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిశీలించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ సోమవారం ఆకస్మికంగా పర్యటించి తనిఖీ నిర్వహించారు. వార్డుల్లో పర్యటించిన ఆమె పారిశుధ్య నిర్వహణ, రోడ్ల పరిస్థితి, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులను పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి ఆయా వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో మురుగు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, రోడ్లు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. వార్డుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, కౌన్సిలర్లు యూనుస్, సిద్దిక్, వాజీద్, సత్యం, డీఈ హన్మంతరావు, ఏఈ వేణు ప్రసాద్, టీపీఓ దేవరాజు, టీపీవో మల్లికార్జున్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# భూముల హద్దులు తేల్చాలి.. మైలారం రైతుల వినతి

సిరికొండ సెప్టెంబర్ 28(జనంసాక్షి): తమ వ్యవసాయ భూములకు స్పష్టమైన హద్దులు చూపించి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మైలారం గ్రామానికి చెందిన రైతులు సిరికొండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. మైలారం గ్రామ శివారులోని సర్వే నంబర్లు 137, 138, 139, 288, 128లో గల వ్యవసాయ భూముల్లో తాము గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటున్నామని రైతులు తెలిపారు. అప్పటి ప్రభుత్వం తమకు ఆయా భూములకు పట్టాలు కూడా మంజూరు చేసిందని పేర్కొన్నారు. 2015 సంవత్సరంలో అటవీశాఖ అధికారులు ఆయా ప్రాంతాల్లో దిమ్మెలు ఏర్పాటు చేసి హద్దులను గుర్తించారని రైతులు తెలిపారు. అనంతరం ఈ విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా రెవెన్యూ అధికారులు, అటవీశాఖ అధికారులు, గ్రామ ప్రజలు, రైతుల సమక్షంలో భూములను సర్వే చేసినట్లు వివరించారు.

సర్వే అనంతరం సుమారు 100 మీటర్ల దూరంలో జేసీబీ సహాయంతో అటవీశాఖ అధికారులు కందకం ఏర్పాటు చేసినట్లు రైతులు తెలిపారు. తమ భూముల పరిధిలో కుచ్చాలు, హద్దు గుర్తులు కూడా ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు.

గతంలో జరిగిన సర్వే వివరాలు, ఏర్పాటు చేసిన దిమ్మెలు, కుచ్చాలు, హద్దు గుర్తులు, కందకం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు మరోసారి భూములను పరిశీలించాలని రైతులు కోరారు. తమకు చెందిన వ్యవసాయ భూముల హద్దులను స్పష్టంగా చూపించి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

భూముల విషయంలో నెలకొన్న సందిగ్ధతను తొలగించి, అధికారిక రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి తమకు స్పష్టత కల్పించాలని రైతులు అధికారులను కోరారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ భారీ నిరసన

### సార్ ప్రక్రియపై అభ్యంతరాలు.. ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) ఓటు హక్కు పరిరక్షణ, పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొని నిరసనకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సార్ ప్రక్రియపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఎన్నికల సంఘం తీరుపై నిరసన తెలిపారు. సార్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సార్ ప్రక్రియ అనంతరం ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడుతూ, ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఓటు హక్కు పరిరక్షణ, ఓటర్ల జాబితాలో పారదర్శకత, సార్ ప్రక్రియకు సంబంధించిన తమ అభ్యంతరాలు, డిమాండ్లను కలెక్టర్‌కు వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడి ఓటు హక్కు రక్షించబడేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్, పండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు. వివిధ కాంగ్రెస్ సెల్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.